17.04.2004

**భారతీయ రిజర్వు బ్యాంకు**

**విదేశీ మారక విభాగం**

కేంద్ర కార్యాలయం, ముంబయి-400 001.

ఆర్‌బిఐ/2004/153

ఎపి/డిఐఆర్ సిరీస్ సర్క్యులర్ నెం. 86

**విదేశీ మారక అధీకృత డీలర్లందరికి**

ఆర్యా

**ఫెమా 1999-కరెంట్ ఖాతా లావాదేవీలు**

**విదేశాల్లోవున్న సన్నిహిత బంధువుల నిర్వహణ నిమిత్తం రెమిటెన్స్**

**విదేశీ కంపెనీల నుంచి భారతదేశంలో డిప్యుటేషన్‌లో ఉన్న భారత జాతీయుల అభ్యర్థనలు**

భారత ప్రభుత్వం ప్రకటన నెం. జిఎస్ఆర్ 381 (ఇ) తే. 3.5.2000 మరియు సవరణ ప్రకటన నెం. ఎస్ఓ 301 (ఇ) తే. 30.2.2001 లోని అంశం 7 షెడ్యూలు 3 ప్రకారం విదేశీయులు (పాకిస్థాన్‌వారు తప్ప) తాత్కాలిక నివాసం భారతదేశంలో ఏర్పరచుకొని ఉంటే నికర జీతాన్ని విదేశాల్లోవున్న తమ సన్నిహిత బంధువుల పోషణ నిమిత్తం పంపవచ్చు (పన్నులు మినహాయించి మరియు భవిష్యనిధి ఇతర కోతలు మినహాయించి). ప్రస్తుతం విదేశీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయులు భారతదేశంలో ఉన్న వారి దగ్గర్నుంచి అభ్యర్థనలు ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకుకు పంపడం జరిగుతోంది.

2. సమీక్షానంతరం, విదేశీయులకు (పాకిస్తానీయులు కానివారికి) ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ రెమిటెన్స్ వసతిని, ప్రస్తుతం భారతదేశంలోఉన్న విదేశీ కంపెనీలలో పనిచేస్తూన్న భారతీయుల కూడా విస్తరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం అధీకృత డీలర్లు (పన్నులు మినహాయింపు, భవిష్యనిధి మరియు ఇతర కోతలు మినహాయించి) నికర జీతాన్ని సదరు పౌరులు విదేశీ కంపెనీ కార్యాలయంలో లేదా శాఖలో లేదా సహాయక శాఖలో లేదా భారతదేశ సంయుక్త వెంచర్‌లో పనిచేస్తూ విదేశాల్లో ఉన్న సన్నిహితుల పోషణ నిమిత్తం రెమిట్ చేయడాన్ని అనుమతించాలి. 1.5.2003 నాటి భారత ప్రభుత్వ ప్రకటన నెం. జిఎస్ఆర్ 397 (ఇ) దీని వెంట జతచేస్తున్నాం.

3. ఈ సర్క్యులర్‌లోని అంశాలను అధీకృత డీలర్లు వారి శాఖలకు తెలియజేయాలి.

4. ఫెమా 1999 (1999 నాటి 42 చట్టం) లోని సెక్షన్లు 10(4), 11(1) ల ప్రకారం సర్క్యులర్‌లోని నిర్దేశాలను జారీచేశారు.

మీ విధేయులు

**(గ్రేస్ కోషీ)**

చీఫ్ జనరల్ మేనేజర్

**ఆర్థిక మరియు కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ**

**(ఆర్థిక వ్యవహారాల విభాగం)**

**ప్రకటన**

కొత్త ఢిల్లీ 1.5.2003

జిఎస్ 397 (ఇ) - ఫేమా 1999 (1999 నాటి 42 చట్టం) లోని సెక్షన్ 5, ఉప సెక్షన్ (1), సెక్షన్ 46లోని ఉపసెక్షన్ (2)లోని క్లాజ్ (ఎ) ప్రకారం ఆర్‌బిఐతో సంప్రదించి కేంద్రప్రభుత్వం ప్రజాశ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని దిగువ సవరణను విదేశీ మారక యాజమాన్య నియమావళి (కరెంట్ ఖాతా లావాదేవీలు) 2000 లో ప్రతిపాదించింది -

1) **లఘునామం మరియు అమలు** (1) ఈ నియమావళిని విదేశీ మారక యాజమాన్య నియమావళి (కరెంటు ఖాతా లావాదేవీలు) (రెండో సవరణ) 2003 అని పిలుస్తారు. (2) అధికార రాజపత్రంలో ప్రచురితమయిన తేదీ నుంచి ఈ నియమాలు అమలులోకి వస్తాయి.

(2) విదేశీ మారక యాజమాన్య నియమావళి (కరెంటు ఖాతా లావాదేవీలు) 2000లలో

(ఎ) షెడ్యూల్ 1 అంశం 6 స్థానే కింది అంశాలు ఆదేశమవుతాయి.

"6 రూపీ స్టేట్ క్రెడిట్ రూట్ లో జరిగేఎగుమతుల మీద కమిషన్ చెల్లింపు (తేయాకు, పొగాకు ఎగుమతుల ఇన్వాయిస్‌లో 10 శాతం దాకా కమీషన్ మినహాయించి)"

(బి) షెడ్యూల్ 3 అంశం 7లో

(A) క్లాజ్ (1) స్థానే దిగువ క్లాజ్‌ను చేర్చారు.

(i) నికర వేతనాన్ని మించి (పన్నుల మినహాయింపు, భవిష్యనిధి మరియు ఇతర కోతలు మినహాయించి)

భారతదేశ శాశ్వత నివాసి అవకుండా నివసిస్తున్న వ్యక్తి

(a) పాకిస్తాన్ కాకుండా ఇతర విదేశీ పౌరుడయి ఉంటే

(b) భారతదేశ పౌరుడయినా ప్రస్తుతం విదేశీ సంస్థ / కార్యాలయం, శాఖ, సహాయక శాఖ లేదా సంయుక్త

వెంచర్‌లో డిప్యుటేషన్‌లో ఉన్న

(B) 'ఉద్యోగం' అన్న పదం స్థానే వివరణకోసం 'ఉద్యోగం' లేదా 'డిప్యుటేషన్' అన్న పదాలు చేర్చాలి.

(ఎఫ్ నెం. 1/5/ఇసి/2000/సంపుటి-11)

**జిఎస్.దత్**

సంయుక్త కార్యదర్శి

గమనికః ప్రధాన నియమాలు జిఎస్ఆర్ 381 (ఇ) తే 3-5-2000 రాజపత్రంలో భాగం - 2, సెక్షన్ 3, ఉపసెక్షన్ (1)లో ప్రచురితమయ్యాయి. తరవాత వాటిని ఎస్ఓ 301(ఇ) 30-3-2001న సవరించారు.